క్లుప్తంగా

విజయవంతంగా డ్రైడే పనులు



టైర్లలో నిలిచిన నీటిని పారబోయిస్తున్న మున్సిపల్ కమిషనర్ వేణు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని శివారు గ్రామాలైన పల్లిపాడు, దిద్దుపూడి 15, 16, 17 వార్డుల్లో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ చింతా వేణు ఆయా వార్డులలో కలియతిరిగి నీరు నిలిచి ఉన్న ప్రదేశాలను గుర్తించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమల వ్యాప్తి జరిగితే ప్రాణాంతకమైన డెంగీ, మలేరియా జ్వరాలు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తికి 20 మంది ఎంపిక



మాట్లాడుతున్న డీపీఎం శ్రీనివాస్

సత్తుపల్లిరూరల్: మండలంలో ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా చిరువ్యాపారాల నిర్వహణకు 20మంది మహిళలు ఎంపికైనట్లు శ్రీశక్తి భవనం డీపీఎం శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం మహిళా శక్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎంలు సుబ్బారావు, శ్రీనివాస్, సీసీలు రామారావు, ప్రసాద్, చెన్నారావు, షబ్బీర్, తులసి, భాస్కర్, శ్రీనివాస్, కృష్ణయ్య, ఈఓ రత్నకుమారి పాల్గొన్నారు.

ఎంపీడీఓగా రమాదేవి

వేంసూరు: వేంసూరు మండల ఎంపీడీఓగా రమాదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వేంసూరు ఎంపీడీఓగా పని చేసిన రమేష్ గత నెలలో పదవి విరమణ పొందగా.. సత్తుపల్లి ఎంపీడీఓ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు స్వీకరించారు. నూతన ఎంపీడీఓగా రమాదేవి మండలానికి వచ్చారు.

ఈ పాఠశాల ఒక పూటే..

కారేపల్లి: మండలంలోని గిద్దెవారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం ఒక పూటే పాఠశాల కొనసాగించారు. ఉదయం బోధించాక ముగ్గురు ఉపాధ్యాయులు బడికి తాళాలు వేసుకుని వెళ్లిపోయారు. కోమట్లగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో జరుగుతున్న ఉపాధ్యాయుల సన్మాన సభకు వారు వెళ్లడంతో విద్యార్థులు ఆవరణలో ఆడుకుంటూ కనిపించారు. ఈ విషయమై ఎంఈఓ జయరాజును వివరణ కోరగా స్కూల్ మూసేయడానికి అనుమతి లేదని, విచారించి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

బీమా చెక్కు అందజేత

చింతకాని: చింతకాని సొసైటీ కార్యాలయంలో చింతకాని గ్రామానికి చెందిన తిప్పట్ల ఆదెమ్మకు సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి శుక్రవారం బీమా చెక్కును అందజేశారు. చింతకాని సొసైటీలో గ్రామానికి చెందిన తిప్పట్ల వెంకటేశ్వర్లు పంట రుణాన్ని తీసుకున్నాడు. ఇటీవల వెంకటేశ్వర్లు మృతి చెందగా సొసైటీలో గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉన్నందున అతని భార్య ఆదెమ్మకు రూ.50 వేల బీమా చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

శాకాంబరీదేవిగా వాసవీ మాత

మధిర: స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం వాసవీ మాత శాకంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శ్రీనివాసుల శేషాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు కపిలవాయి జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సామూహిక సీమంతాలు

బోనకల్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని గర్భిణులకు శుక్రవారం సామూహిక సీశ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏసీడీపీఓ వీరభద్రమ్మ, సూపర్‌వైజర్ రమాదేవి, హెచ్ఎమ్ విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా

సత్తుపల్లిరూరల్: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టాలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సత్తుపల్లిలోని కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు ఎస్.రామకృష్ణ, యోబు, రామారావు, బస్వయ్య, శ్రీనివాసరావు, నర్సింహారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విధేయతకు పట్టం..

- సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటీల భర్తీ
- ఐదేళ్ల తర్వాత సత్తుపల్లికి పాలకవర్గం
- పదవుల పందేరంలో 'మట్టా' మార్క్



డాక్టర్ మట్టా దయానంద్‌తో దోమా ఆనంద్‌బాబు

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల నియామకం పూర్తయింది. ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకే పదవులు ఇస్తామని చెప్పినట్లుగానే అనుచర వర్గానికే పదవుల పందేరంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పెద్దపీట వేయటంపై పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. సత్తుపల్లి మార్కెట్ చైర్మన్ పదవి ఎస్సీ జనరల్, కల్లూరు మార్కెట్ చైర్మన్ పదవి జనరల్ మహిళకు రిజర్వ్ అయింది. ఈనేపథ్యాన సత్తుపల్లికి చెందిన మాల సామాజికవర్గం నేత దోమా ఆనంద్‌బాబు, కల్లూరులో కమ్మసామాజిక వర్గానికి చెందిన భాగం ప్రభాకర్‌చౌదరి సతీమణి నీరజదేవిని చైర్మన్ ఎంపిక చేశారు. పాలకవర్గం కూర్పులోనూ సమతుల్యత పాటిస్తూ ప్రధాన సామాజిక వర్గాలకు డైరెక్టర్లుగా అవకాశం కల్పించారు.

మట్టా కుటుంబాన్ని నమ్ముకుని..

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ కుటుంబం రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి అనుచర వర్గంగా పేరొందిన వారికి పదవులు దక్కుతాయని ఈ నియామకాలతో చెప్పినట్లయింది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో దయానంద్, 2024 ఎన్నికల్లో రాగమయి పోటీ చేసినప్పుడు పని చేసిన కార్యకర్తలకు పదవులు కేటాయించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. సత్తుపల్లి చైర్మన్‌గా నియమితులైన దోమా ఆనంద్‌బాబు పదేళ్ల నుంచి మట్టా రాగమయి, దయానంద్ అనుచరుడిగా కొనసాగుతున్నారు. 2014 ఎన్నికల్లో దయానంద్ ఓడిపోయినా ఆయనను వీడలేదు. ఇక కల్లూరు మార్కెట్ చైర్మన్ పదవి దక్కించుకున్న భాగం ప్రభాకర్‌చౌదరి సతీమణి నీరజాదేవి కల్లూరుకు వచ్చి కేవలం మూడున్నరేళ్లే అయింది. అయితే, గత అసెంబ్లీ ఎన్నికల్లో రాగమయి విజయానికి కృషి చేశారు.

సత్తుపల్లికి ముహూర్తం కుదిరింది..

బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో సత్తుపల్లి మార్కెట్ చైర్మన్ పదవిని భర్తీ చేయడం రాజకీయంగా పరిశీలిస్తే సవాల్‌గా ఉండేది. మొదటి ఐదేళ్లు చైర్మన్ పదవి జనరల్‌కు రిజర్వ్ అయినప్పుడు ఎవరిని ఎంపిక చేయాలో అర్థం కాక కాలయాపన జరిగింది. చివరికి దయానంద్‌కు అనుచరుడైన మలిరెడ్డి మురళీరెడ్డి సతీమణి కిరణ్మయికి చైర్మన్ పదవి ఇచ్చినా ఏడాది తర్వాత పొడిగించలేదు. అప్పటి నుంచి మళ్లీ చైర్మన్ పదవికి ఆశావాహులు పోటీపడుతున్నా హామీలతోనే సరిపుచ్చారు. 2023 జనవరిలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవుల రిజర్వేషన్లు మారాయి. అయినా కొత్త నియామకాలపై అప్పటి ప్రభుత్వం చొరవ చూపలేదు. దీంతో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పదేళ్లలో ఏడాది తప్ప మిగతా తొమ్మిదేళ్లు భర్తీ కాలేదు. ఇకపోతే కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పని చేసిన చెక్కిలాల లక్ష్మణ్‌రావుకు మాత్రం రెండుసార్లు పదవివీలం పొడించడంతో నాలుగేళ్లు పనిచేసే అవకాశం లభించింది.

కల్లూరు మార్కెట్ చైర్మన్‌గా నీరజాదేవి



భాగం నిరజాదేవి

కల్లూరు: కల్లూరు మార్కెట్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన భాగం నీరజాదేవి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయి. అలాగే, వైస్ చైర్మన్‌గా పెనుబల్లి మండలానికి చెందిన రాజబోయిన కోటేశ్వరరావును నియమించారు. ఇక డైరెక్టర్లుగా రెడ్డి వెంకటకృష్ణారావు(చిన్నకోరుకొండి), లింగబోయిన పుల్లారావు(చంద్రుపట్ల), దేవరపల్లి నాగమణి(లింగాల), దారా రామారావు, సయ్యద్ నబీ, దొడ్డపనేని శ్రీనివాసరావు(ఎర్రబోయినపల్లి), బందెల మల్లీశ్వరి(పుల్లయ్యబంజర్), పోతురాజు కిషోర్(మండాలపాడు), బానోత్ బాలాజీ నాయక్(చీన్యాతండా), కర్రి వెంకటేశ్వరరావు(కొత్తకారాయిగూడెం), ఏటుకూరి హరీష్‌చౌదరి(తాళ్లపెంట), కర్నాటి శ్రీనివాసరెడ్డి(చింతగూడెం) నియమితులయ్యారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌లకు చైర్మన్, డైరెక్టర్లు మాట్లాడుతూ.. కృతజ్ఞతలు తెలిపారు.

ముద్ద దిగట్లేదు సారూ..

సత్తుపల్లి మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థుల ఆవేదన



దయానంద్‌కు సమస్యలు వివరిస్తున్న విద్యార్థులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మైనార్టీ గురుకులాన్ని శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆవేదనను ఆయనకు తెలిపారు. హాస్టల్‌లో మెనూ పాటించడం లేదని, అన్నం గడ్డలుగా ఉండడమే కాక చారు, బూస్ట్‌పాలు నీళ్లలా ఉంటున్నాయని చెప్పారు. దీంతో భోజనం చేయాలంటే గొంతులో ముద్ద దిగడం లేదని వాపోయారు. అంతేకాక కోడిగుడ్లు, చికెన్ సరిగా ఇవ్వడం లేదని తెలిపారు. అలాగే, నీళ్లు మోయడం, పిండి కలపడం వంటి పనులు చేయిస్తున్నారని చెప్పారు. వాష్‌రూమ్ డోర్లు పగిలిపోయాయని తెలిపారు. కాగా, ఫుడ్ రిజిస్టర్‌లో దిద్ది ఉండటాన్ని గమనించి దయానంద్ ఆరా తీశారు. అయితే, బూస్ట్ అయిపోయిందని, తలుపులు కొత్తవి తెప్పిస్తామని ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య సమాధానం ఇచ్చారు. నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, ఎండీ.కమల్‌పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట వినుకొండ కృష్ణ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకు నిధులేవి?



మధిర: మాట్లాడుతున్న ఏలూరి నాగేశ్వరరావు

మధిర/తల్లాడ: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలు అమలుకు తెలంగాణ బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని భారతీయ జనతా పార్టీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు ఆరోపించారు. శుక్రవారం మధిర పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసే పరిస్థితి లేదని, రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చి రుణమాఫీ డిఫాల్టర్ల జాబితా నుంచి తొలగిస్తారో లేదో స్పష్టత ఇవ్వలేదన్నారు. అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టింది ఆర్థిక బడ్జెట్టో, లేదంటే అప్పుల పత్రమో క్లారిటీ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు పట్టిన గతే.. రేవంత్ సర్కార్‌కు కూడా పడుతుందన్నారు. అదే విధంగా తల్లాడలో ఆపతి వెంకటరావు అధ్యక్షతన నిర్వహించిన మండలస్థాయి సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉప్పల శారద పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా, రూ.500 బోనస్, పంట నష్ట పరిహారం నిధులను ఈ ఏడాది చెల్లిస్తారా లేదో చెప్పలేదన్నారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులుగా తమ్మిశెట్టి కృష్ణ, సంగీతం సాయిచంద్, కార్యదర్శిగా పెరికె కిరణ్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శిగా చల్లా నరేష్, దళిత మోర్చా కార్యదర్శిగా వేము అశోక్, ఓబీసీ మోర్చా కార్యదర్శిగా చల్లా నరసింహారావు, దాసరి శ్రీనివాసులను నియమించారు. మల్లారం గ్రామం నుంచి నీలం తిరుపతరావు, ముత్యాల సాంబశివరావు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ సురేష్, కోటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగులు, ఎంపీటీసీ తిరుమలాదేవి, బీజేపీ జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, పట్టణ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గరంగరంగా మండల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ కవిత

ఎర్రుపాలెం: మండలపరిషత్ సర్వసభ్య సమావేశం గరంగరంగా జరిగింది. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పలు శాఖల అధికారుల తీరుపై సభ్యులు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా విద్యాశాఖ పనితీరుపై ఎంఈఓ వై.ప్రభాకర్ నివేదిక ఇస్తున్న క్రమంలో జెడ్పీటీసీ శీలం కవిత స్పందిస్తూ.. గత ఐదేళ్లుగా టీచర్ల కొరత చూపిస్తూ ఉంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ప్రశ్నించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ల ఎంపిక ప్రజాప్రతినిధులకు తెలియకుండా ఎలా చేశారని, ఎంపికైన వారిలో చాలా మంది నిరక్షరాసులే ఉన్నారని జెడ్పీటీసీ కవిత ప్రశ్నించారు. ఇందిరా డెయిరీ మీటింగ్‌లకు కనీసం ఎంపీపీ, జెడ్పీటీసీలను ఎందుకు పిలవడం లేదని ఐకేపీ ఏపీఎం కె.వెంకటేశ్వర్లును జెడ్పీటీసీ కవిత నిలదీయగా.. మరోసారి ఇలా జరగకుండా చూస్తామని తెలిపారు. ఐదుగురు డాక్టర్లు ఉండాల్సి ఆస్పత్రిలో ఒక్కరు కూడా లేరని, ఈ పోస్టులు ఎందుకు భర్తీకి నోచుకోడం లేదని పీహెచ్‌సీ ఇన్‌చార్జ్ డాక్టర్ సాకేత్‌ను వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావు ప్రశ్నించగా.. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ వద్ద ఈసమస్య ఉందని డాక్టర్ సభకు వివరించారు. రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రస్తుతం కొత్త రైతుల నుంచి రైతుబీమా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఏఓ కె.విజయభాస్కరరెడ్డి తెలిపారు. సమావేశం అనంతరం వచ్చే నెల ఐదవ తేదీతో సభ్యుల పదవీ కాలం ముగియనుండటంతో ఎంపీపీ శిరీష, జెడ్పీటీసీ కవిత, ఎంపీటీసీ సభ్యులు, బదిలీ సెక్రటరీలు, కార్యాలయం సూపరిండెంట్ వెంకటేశ్వరరెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సురేందర్ నాయక్, తహసీల్దార్ ఉషాశారద, సూపరిండెంట్ వెంకటేశ్వరరెడ్డి, ఏపీడీ పీఓ కృష్ణశ్రీ, ఏఎస్‌డబ్ల్యూ రాజు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

మధిరరూరల్: మండలంలోని నాగవరప్పాడు ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన పురం సంగారావును, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా పదోన్నతి పొందిన మేడిశెట్టి కృష్ణారావును ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లుగా పనిచేస్తూ గ్రేడ్-2 సూపర్వైజర్లుగా పదోన్నతి పొందినపురం, ఉషారాణి, తెల్లమేకల సరితలను, అంగన్‌వాడీ హెల్పర్‌గా పనిచేస్తూ టీచర్‌గా పదోన్నతి పొందిన అక్కి కృష్ణవేణిని, బదిలీపై వెళ్లిన కట్టా శ్రీలతను నాగవరప్పాడు మాజీ సర్పంచ్ మొరుబోయిన నాగమణి ప్రసాద్, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వై.ప్రభాకర్‌రావు, కాంప్లెక్స్ హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి వీరిని అభినందించి మాట్లాడారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందన్నారు.

అనంతరం ఎన్నో సంవత్సరాలుగా అంగన్‌వాడీ హెల్పర్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కొత్తపల్లి అక్కమ్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, రవికుమార్, లింగయ్య, గ్రామ పెద్దలు ప్రసాద్, ఎంపీటీసీ రాజరాజేశ్వరి, కోటేశ్వరావు, శ్రీనివాసరావు, నాగమణి పాల్గొన్నారు.

మల్లీశ్వరికి ఘన సత్కారం..

వేంసూరు: మండలంలోని వెంకటాపురం ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్‌గా నాలుగేళ్లుగా పనిచేస్తున్న మల్లీశ్వరి బదిలీపై కల్లూరు ప్రాజెక్ట్‌కు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం వెంకటాపురం గ్రామంలో ఆమెకు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీచర్లు సుశీల, ఎల్జిబెత్, శివమ్మ, సుజాత, వాణి, భారతి, విజయలక్ష్మి, నాగేంద్ర, విజయకుమారి, జయకుమారి, మస్తాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ అధ్యక్షుడికి ప్రశంసలు



సర్టిఫికెట్ అందుకుంటున్న ఆంజనేయులు

తల్లాడ: తల్లాడ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు ఈనెలలో పది మంది నూతన సభ్యులను చేర్పించగా ఇంటర్నేషనల్ పిన్ సర్టిఫికెట్ అందుకున్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన సంస్థ అధ్యక్షుడు ప్యాట్రికో ఓలరియా లయన్ అమరిలియాస్ ఆయనకు సర్టిఫికెట్ అందించగా పలువురు అభినందించారు.

సాయిస్ఫూర్తిలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్

సత్తుపల్లిరూరల్: గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం యాక్సెంచర్ ఐటీ కంపెనీ వారిచే ఆఫ్‌లైన్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. 42 మంది విద్యార్థులు హాజరుకాగా పి.లక్ష్మీప్రసన్న, కె.మానస అర్హత సాధించారు. ఎంపికైన వీరికి ఏడాదికి రూ.4.60 లక్షల వేతనం అందించబడుతుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ పార్థసారధిరెడ్డి, ట్రస్టీ అన్విద, కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శేషారత్నకుమారి, అధ్యాపకులు అభినందించారు.

తాగునీటిలో కోళ్లవ్యర్థాలు

ఏన్కూరు: మండలంలోని తూతకలింగన్నపేటలో వారం రోజులుగా మిషన్ భగీరథ ద్వారా సరఫరా నీటితో కోడిరెక్కలు, ఇతర వ్యర్థాలు వస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని, ఇకనైనా అధికారులు స్పందించాలని కోరారు.

కళాశాలలో వనమహోత్సవం

వైరా: స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాడెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఎన్ఎస్ఎస్ పీఓ లింగారావు, కృష్ణారావు, నాగలక్ష్మి, వేణు, చైతన్య, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో..

కారేపల్లి: మండలంలోని అప్పాయిగూడెం వ్యవసాయ మార్కెట్ గోదాం ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగలక్ష్మి, మార్కెట్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, లక్ష్మయ్య, మధు, మునీర్, రంజిత్, శ్రీనివాసరావు, సదానందం, హరికృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లి జీజేసీలో రోబోటిక్ టెక్నాలజీ

కారేపల్లి: కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మెకానికల్ ఇంజనీరింగ్ ఒకేషనల్ విభాగంలో రోబోటిక్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం శుక్రవారం రోబోను ప్రారంభించి మాట్లాడారు. ఇంటర్మీడియట్ బోర్డు నూతనంగా ప్రవేశపెట్టిన రోబోటిక్ టెక్నాలజీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సర్వో మోటర్-4, సింగిల్ గ్రిప్పర్ మానిప్యూలేటర్ రోబోలను ప్రదర్శించారు. అధ్యాపకులు దుర్గాప్రసాద్, సుధీర్, రాంబాబు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో గల తెలంగాణ గిరిజన బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు గిరిజన బాలికల నుంచి స్పాట్ అడ్మిషన్లకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీవాణి తెలిపారు. కళాశాలలో బీకామ్ (సీఏ)లో 2, బీఎస్సీ బీజెడ్‌సీలో 10, బీకామ్ జనరల్-10, బీఎస్సీ ఎంపీసీ, ఎంపీసీఎస్‌లో 25, డేటా సైన్స్‌లో 25 సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 94910 63083, 83328 64686, 96409 47467 నంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ సుందర్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుర్నవల్లి, కలకొడిమ, బస్వాపురం, ముద్దునూరు, కేశ్వాపురం, రంగాపురం, పుణ్యపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని.. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రజకుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

కొణిజర్ల: రజక వృత్తి దారుల సంక్షేమానికి ప్రభుత్వ అధిక నిధులు కేటాయించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం తనికెళ్లలో జరిగిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రజక వృత్తి దారులకోసం ప్రభుత్వం బడ్జెట్‌లో కేవలం రూ.30 కోట్లు కేటాయించడం సరికాదన్నారు. హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జనగామ జిల్లాకు ఐలమ్మ పేరు పెట్టాలన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

ముదిగొండ: మండలంలోని సువర్ణాపురం, ముదిగొండ గ్రామాల్లో డెంగీ కేసులు నమోదు కావడంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు ముదిగొండ పీహెచ్‌సీ వైద్యాధికారిణి అరుణాదేవి తెలిపారు. సువర్ణాపురంలో గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో రోగులకు మందులు అందించారు. గ్రామంలో వైద్య సిబ్బంది జ్వర సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది లత, రత్నకుమారి, వెంకటరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంసూరు మండలంలో..

వేంసూరు: మండల పరిధిలోని వేంసూరు, కందుకూరు, మొద్దులగూడెం, చౌడవరం గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు.

కాకర్లపల్లిలో..

సత్తుపల్లిరూరల్: మండలంలోని కాకర్లపల్లి గ్రామంలో గంగారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించి.. రోగులకు రక్త పరీక్షలతో పాటు బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ అవినాష్, ఏఎన్ఎంలు పద్మ, మంజుల, అనిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గోకవరంలో..



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కల్లూరురూరల్: మండలంలోని గోకవరం గ్రామ పంచాయతీలో శుక్రవారం పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ప్రభుత్వ వైద్యురాలు శ్రీజన్య, హెచ్ఓ రేవతి, హెల్త్ సూపర్‌వైజర్ రామారావు, వైద్య సిబ్బంది అనిత తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ విజయ దివస్ ర్యాలీ



ఏన్కూరులో మానవహారం నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్/ఏన్కూరు: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో, ఏన్కూరులోని గురుకుల విద్యాలయంలో శుక్రవారం కార్గిల్ విజయ దివస్ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ముందుగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి అమరులైన భారత జవానులకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అదే విధంగా ఏన్కూరులో విద్యార్థులు గురుకుల విద్యాలయం నుంచి ప్రధాన సెంటర్ వరకు ప్రదర్శనగా వచ్చి అక్కడ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాదావత్ రవి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ క్యాడెట్లు, అధ్యాపకులు రాంబాబు, బంగారి, మధు, నరీన్, గురుకుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రిటైర్డ్ సైనికులకు సత్కారం..

సత్తుపల్లిటౌన్: వాసవీక్లబ్ సత్తుపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయదివస్‌ను పురస్కరించుకొని సత్తుపల్లిలోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో పని చేస్తున్న రిటైర్డ్ సైనిక ఉద్యోగులు కిరణ్, హమీద్, సురేష్, పాషా, వెంకటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. వీరికి గొడుగులు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రామలింగేశ్వరరావు, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ పి.శివకుమార్, క్లబ్ అధ్యక్షులు పసుమర్తి గోపాలరావు, వనమా నరేష్, వీరరాఘవులు, సిబ్బంది పాల్గొన్నారు.

వితరణల వెల్లువ..

విద్యార్థిని చదువులకు ఎన్ఆర్ఐ..



లావణ్యకు నగదు అందజేస్తున్న ఉపాధ్యాయుడు సూర్యప్రకాశరావు

వైరా: కొణిజర్ల మండలం తనికెళ్లకు చెందిన భూక్యా లావణ్య ఎన్ఐటీ వరంగల్‌లో బీటెక్ 3వ సంవత్సరం చదువుతుంది. తండ్రి మృతి చెందగా తల్లి రెక్కల కష్టంతో చదివిస్తున్నది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో ఎన్ఆర్ఐ కొండబోలు సురేష్ చౌదరి లావణ్య చదవుల నిమిత్తం రూ.10 వేలు వితరణ చేశారు. ఆయన పంపిన డబ్బును ఉపాధ్యాయులు జీవీ సూర్యప్రకాశరావు శుక్రవారం వైరాలో అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్‌రావు, గోపాలరావు, రాము, విద్యార్థిని తల్లి ఆదిలక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ, అంబేడ్కర్ విగ్రహాల నిర్మాణానికి దాతలు..

కల్లూరురూరల్: కల్లూరులోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మించ తలపెట్టిన మహాత్మాగాంధీ, అంబేడ్కర్ విగ్రహాల నిర్మాణానికి శుక్రవారం దాతలు ముందుకు వచ్చారు. ఈ మేరకు మహాత్మాగాంధీ విగ్రహ నిర్మాణానికి కల్లూరు ఆర్య వైశ్య సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎంవీవీకే శర్మకు రూ.50 వేలు అందించారు. అదే విధంగా అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త, కల్లూరు మండలం ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన బీరవెల్లి శ్రీనివాసరావు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నాయకుడు శ్రీనివాసరావు, ప్రముఖులు చందర్‌రావు, అచ్యుతరావు, రామారావు పాల్గొన్నారు.

పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్..

ఏన్కూరు: గ్రామపంచాయతీ ఏన్కూరు మండల ప్రజలందరికీ అందుబాటులో ఉండుటకు శ్రీరామగిరి వాస్తవ్యులు మల్లేపాటి లక్ష్మయ్య జ్ఞాపకార్థం భార్య తులశమ్మ, కుమారుడు మాధవరావు ఫ్రీజర్ బాక్స్‌ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సకినాల రమేష్, ఎంపీఓ వెంకటసత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు..



బ్యాగులు, నోట్‌బుక్స్ అందజేస్తున్న దాతలు

ముదిగొండ: మండలపరిధిలోని పెద్దమండవ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ చేయగా.. వాటిని ఫౌండేషన్ అధ్యక్షుడు అనీల్‌కుమార్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్రామిరెడ్డి అందించారు. అదే విదంగా గ్రేస్ సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని మాదాపురం, కట్టకూరు, మేడేపల్లి, యడవల్లి గ్రామాల్లోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లోని 560 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ చేశారు. మేడేపల్లి జెడ్పీ పాఠశాలలో జరిగిన కార్యక్రమలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, గ్రేస్ సర్వీస్ సొసైటీ ప్రతినిధి ప్రసాద్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కంభంపాటి శాంతి, పాఠశాల హెచ్ఎం అన్నపూర్ణమ్మ, మాజీ ఉపసర్పంచ్ నరసింహారావు, చేతన ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ సీతారామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భట్టి చిత్రపటానికి పాలాభిషేకం

ఎర్రుపాలెం: మండలంలోని కట్లేరు లిఫ్టు స్కీంకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రూ.500 కోట్లను బడ్జెట్‌లో కేటాయింపు చేయడం పట్ల శుక్రవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఘనంగా భట్టి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, పీసీసీ మెంబర్ ప్రతాపరెడ్డి, నాయకులు నాగిరెడ్డి, లక్ష్మణరావు, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, కృష్ణారావు, గోవర్ధన్‌రెడ్డి, రాజీవ్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తల్లాడ: మండలంలోని కలకొడిమ గ్రామంలో శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులు పంపిణీ చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల నాయకులు దిరిశాల నరసింహారావు, మాజీ సర్పంచ్ ఆదూరి దాసురావు, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, మల్టీ పర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.